
జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
మంగళవారం 02 12 2025
సంపుటి 1 సంచిక 12
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



## సర్పంచ్ పదవికి వేలంపాట.. రూ.73 లక్షలకు ఏకగ్రీవం

నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా 11 మంది నామినేషన్ వేసారు. ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట వేసారు. 2



## మేడారం పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష 2

## గ్లోబల్ సమ్మిట్ కు ఏర్పాట్లు ..

డిసెంబరు 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. 3

జర్నలిస్ట్ సమస్యల పరిష్కారానికి

## చేపట్టిన మహాధర్నా విజయవంతం చేయాలి

### మహాధర్నా కరపత్రం ఆవిష్కరించిన జర్నలిస్టులు



**దశ, హయత్ నగర్ :** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూ జె) ఆధ్వర్యంలో ఈ నెల 3న హైదరాబాద్లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా టియుడబ్ల్యూజే కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, హయత్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీరాం యాదయ్య కోరారు. హయత్ నగర్ మండల కేంద్రంలోని అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జర్నలిస్టులు ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. జర్నలిస్ట్ జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగుపడలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. 10 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం పరిమితమయ్యాయి. ఆ తర్వాత అధికారంలోకి మిగతా 2వ పేజీలో



# భారం కానున్న విలీనం..

## ప్రజలలో భిన్నాభిప్రాయాలు..

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చాలా కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టిన రేవంత్ సర్కార్.. తాజాగా నవంబర్ 25న నిర్వహించిన కేబినెట్ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ సమీపంలోని మున్సిపాలిటీలు, గ్రామాలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. దీనిపై ప్రజలలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెజారిటీ సానుకూలంగా ఉన్నా, ఆస్తి పన్ను పెరుగుదల, నిధి ఉపయోగం గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

**మెజారిటీ సానుకూలంగా ఉన్నా, ఆస్తి పన్ను పెరుగుదలపై ఆందోళనలు**

**పెద్దఅంబర్‌పేట్, ఘట్‌ఖేసర్ ప్రాంతాల్లో తక్కువ జనాభాకు సరిపడా వనరులు కేటాయించాలని నిపుణులు సూచన**

**మణికొండ, నార్సింగి వంటి ప్రాంతాలు ఆస్తి పన్నుల ద్వారా బలమైన ఆదాయం**


**మణికొండ, నార్సింగి వంటి దట్ట ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**దశ, హైదరాబాద్:** మణికొండ, నార్సింగి వంటి ప్రాంతా లు ఆస్తి పన్నుల ద్వారా బలమైన ఆదాయం సంపాదిస్తున్నాయి, అయితే జవహర్‌నగర్, జల్పల్లి, తుక్కుగూడలో ఆర్థిక సమస్యలు ఉన్నాయి. విలీనం తర్వాత మొత్తం నిధులను ఎలా పంపిణీ చేస్తారో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్థానిక అవసరాలకు ముందు తీసుకునేలా హామీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. నగరానికి సమీపంలో ఉన్న వందల గ్రామాలను చేర్చినా, వాటి గ్రామీణ లక్షణాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. ప్రాంతాలవారీగా జనసాంద్రత భిన్నంగా ఉండడంతో మణికొండ, నార్సింగి వంటి దట్ట ప్రాంతాలకు ప్రాధా న్యత ఇవ్వాలి. పెద్దఅంబర్‌పేట్, ఘట్కేసర్ ప్రాంతాల్లో తక్కువ జనాభాకు సరిపడా వనరులు కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు.ఇక జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన రాజకీయ, సామాజిక ఘర్షణలకు దారితీయవచ్చు. ఇవి సమర్థవంతంగా పరిష్కరించకపోతే విలీన ప్రక్రియ సమస్యలకు దారితీస్తుంది. మిగతా 2వ పేజీలో



# సీఎం రేవంత్ ఫుట్ బాల్ ప్రాక్టీస్..


**దశ, హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్‌లో సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. డిసెంబర్ 13న ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే 'గోట్ కప్' ఫ్రెండ్లీ మ్యాచ్‌లో సీఎం తన జట్టుతో కలిసి మెస్సీ టీమ్‌తో పోటీపడనున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫుట్ బాల్ అంటే చాలా ఇష్టం. గతంలో కూడా..ఆయన హెచ్ సీయూ స్టూడెంట్స్ తో కలిసి ఫుట్ బాల్ ఆడిన సందర్భాలు ఉన్నాయి. వివిధ మైదానాల్లో ఆటవిడుపుగా ఫుట్ బాల్ ఆడారు. ఇప్పుడు ఏకంగా మెస్సీతో కలిసి ఆడే అవకాశం రావడంతో మరింత చురుగ్గా ప్రాక్టీస్ చేస్తున్నారు. 'గోట్ ఇండియా టూర్' భాగంగా ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. మెస్సీ టీంతో తలపడే జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ కెప్టెన్సీ వహించే అవకాశం ఉంది. ప్రభుత్వ స్కూల్స్‌కు చెందిన ఫుట్ బాల్ ప్లేయర్లు రేవంత్ టీంలో ఆడనున్నారు. ఆర్ఆర్ 9 జెర్సీతో సీఎం బరిలోకి దిగనున్నారు. ఎంతో బిజీ ఉన్నప్పటికీ ఈ మ్యాచ్ కోసం సీఎం రేవంత్ ఫుట్‌బాల్ మిగతా 2వ పేజీలో



## ర్యాపిడో డ్రైవర్ అకౌంట్‌లో

# 331 కోట్లు

**దశ, రాంచీ:** ర్యాపిడో బైక్ రైడర్ ఖాతాలో రూ.331 కోట్ల డిపాజిట్లను కేంద్ర దర్యాప్తు సంస్థఈడీకనుగొంది. యాప్ ఆధారిత అగ్రిగేటర్ రాపిడోలోని బైక్‌టాక్సీ డ్రైవర్ ఖాతాలో కోట్ల విలువైన మనీలాండరింగ్ కేసు దర్యాప్తు సందర్భంగా ఈడబ్బును ఈడీ కనుగొంది. వార్తా సంస్థ కేవలం ఎనిమిది నెలల్లోనే డ్రైవర్ బ్యాంకు ఖాతాలో రూ.331 కోట్లకు పైగా జమ అయినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించింది. ఈ డబ్బు అక్రమ బెట్టింగ్ నెట్‌వర్క్‌తో ముడిపడి ఉందని భావిస్తున్నారు. 1xBet ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో డబ్బు జాడను ట్రాక్ చేస్తున్నప్పుడు రాపిడో డ్రైవర్ ఖాతా కనుగొన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ విషయానికి సంబంధించి రాపిడో మిగతా 2వ పేజీలో




## పంచాయతీ ఎన్నికల్లో

# నోటా ఆప్షన్

**పోటీ చేసే అభ్యర్థులకు గుబులు .**

**దశ, హైదరాబాద్:** నోటా.. ఇపుడు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుబులు పుట్టిస్తోంది. తమకు నచ్చని అభ్యర్థుల నుదుట చెమటలు పట్టించే సామాన్యుడి ఆయుధంగా 'నోటా' మారుతోంది. అనేక ఎన్నికల్లో ఉనికినీ చాటిన నోటా.. ఇప్పుడు అభ్యర్థులను మరింత కలవర పెడుతోంది. గతంతో పోల్చితే 'నోటా' పై ప్రజలకు అవగాహన బాగా పెరిగింది. సోషల్ మీడియా ద్వారా అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను ప్రస్తుతం నిరక్షరాస్యులు కూడా గుర్తు పడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో బ్యాలెట్ కింది వరసలో కనిపించే నోటాకు కూడా ఓట్లు పడే అవకాశం ఉంది. పలు ఎన్నికల్లో నాలుగు, ఐదు స్థానాల్లో నోటాకు ఓట్లు నమోదయ్యాయి. దీంతో పంచాయితీ ఎన్నికల్లో నోటా కీలకంగా మారింది. పంచాయతీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్లు మాత్రమే ఉంటాయి. అభ్యర్థులకు ప్రతి ఓటు కీలకంగా మారుతుంది. అనేకసార్లు పోటా పోటీ ఓట్లు రావడం, టై అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అభ్యర్థులు సామ, దాన దండో పాయాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేసేందుకు అభ్యర్థులు వ్యూహరచన చేస్తున్నారు. రాజకీయ, ధన బలం కలిగిన అభ్యర్థులను కూడా ఎదుర్కొనేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. కానీ ఈ నోటా రూపంలో ఉన్న కల్పిత అభ్యర్థి మాత్రం పంచాయతీ బరిలో నిలిచే అభ్యర్థులకు మిగతా 2వ పేజీలో

## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన

**దశ, హైదరాబాద్:** హైదరాబాద్; దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన లభించిందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు, మూడు రోజులపాటు హైటెక్స్ లో ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇ ఎగ్జిబిషన్ విజయవంతంగా మిగతా 2వ పేజీలో




## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ..

- పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీసుకోవడంపై ఆగ్రహం.

**దశ, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీ సుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల 2వ పేజీలో

## రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపించడానికి

# నిరంతరం పనిచేశాం

**మక్తల్‌లో ప్రజా ప్రభుత్వం రెండో సంవత్సరం విజయోత్సవ సభ లో సీఎం రేవంత్**

**దశ, హైద్రాబాద్ :** గత పదేండ్లుగా నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడమే కాకుండా వచ్చే రెండేళ్లలో ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలని సంకల్పించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా ప్రభుత్వం రెండో సంవత్సరం విజయోత్సవ సభలను మక్తల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ నుంచి ప్రారంభించారు. ముందుగా శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు మిగతా 3 లో





# ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

**దశ, నాగర్ కర్నూల్ :** నాగులపల్లి గ్రామంలోని గ్రామంలో మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి మాజీ ఎంపిటిసి, కోడేరు మండలం సింగల్ విండో డైరెక్టర్, గ్రామ ప్రజలు కార్యకర్తలు బలపరిచిన గ్రామపంచాయతీ నాగులపల్లి గ్రామ 3వ వార్డు అభ్యర్థి దూపం అంజనేయులు అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వారితో పాటు 10 మంది అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దూపం అంజనేయులు మాట్లాడుతూ గ్రామ ప్రజల కొరకు, ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు పాల్పడకుండా నీతి న్యాయం కోసం గ్రామ అభివృద్ధి కొరకు సహకరిస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామ ప్రజల సమస్యల పట్ల నా వంతుగా స్వచ్ఛందంగా సేవ చేస్తాను, గ్రామ ప్రజలందరికీ యువకులకు మహిళలకు విద్యావంతులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ ప్రజలు అందరు కూడా మంచి మనసుతో ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా మల్లెపల్లి సరిత జగన్మోహన్ రెడ్డి, పదిమంది వార్డు నెంబర్లను గెలిపించి ఆశీర్వదించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాతోపాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## జర్నలిస్ట్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన మహాధర్నా విజయవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో పయనిస్తుందన్నారు. జర్నలిస్టులకు అక్రేడిషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయాలన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. అరులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని తెలిపారు. వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలి అనే అంశాల ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి అరులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వృత్తి కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకోవాలన్నారు. జర్నలిస్టుల డిమాండ్ల పై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని జర్నలిస్టులు అందరూ ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారి మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శనం జంగయ్య, జర్నలిస్టులు బండ శేఖర్ రెడ్డి, గూడెపు జగన్ గౌడ్, చెరుకు వెంకటస్వామి, రాసాల వెంకటేష్ యాదవ్, నామ ఆంజనేయులు, కుంకుట్లపల్లి రాకేష్, , యాచారం రాములు, దార్ల శ్రీనివాస్, నర్రి రమేష్, చాపల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ..

**మొదటి పేజీ తరువాయి**

చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిందని వడ్ల శ్రీకాంత్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ జీవో చట్టవిరుద్ధమని దీనిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ న్యాయమూర్తి సూరేపల్లి నంద ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారో చెప్పాలని ప్రశ్నించింది. దీనిపై డిసెంబర్ 10వ తేదీలోపు వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసింది.



## సీఎం రేవంత్ ఫుట్ బాల్ ప్రాక్టీస్..

**మొదటి పేజీ తరువాయి**

ప్రాక్టీస్ చేస్తున్నారు. ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్న సీఎం రేవంత్ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే ఈ ఫోటోలను కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఇష్టపడే సీఎం రేవంత్ రెడ్డి, తన వర్క్ షెడ్యూల్‌లో రాత్రి సమయాల్లో కూడా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆదివారం ) రాత్రి ఉప్పల్ స్టేడియంలో స్థానిక ఫుట్‌బాల్ ఆటగాళ్లతో కలిసి ముమ్మరంగా ప్రాక్టీస్ చేశారు. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ 14 సంవత్సరాల తర్వాత ఇండియాను మళ్లీ సందర్శిస్తున్నాడు. GOAT ఇండియా టూర్ 2025 పేరిట డిసెంబర్ 13 నుంచి 15 వరకు నాలుగు నగరాల్లో ఈ టూర్ జరగనుంది. ఫుట్‌బాల్, సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్ మీటింగ్‌లతో కూడిన ఈ ఈవెంట్ బిజీగా సాగనుంది. మెస్సీ టూర్ డిసెంబర్ 13న కోల్‌కతాలో ప్రారంభమై, హైదరాబాద్, ముంబై, ఢిల్లీలో జరిగి ముగుస్తుంది. ఇది ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, కాన్సర్ట్‌లు, చారిటీ ఈవెంట్‌లు, మీట్‌అండ్‌గ్రీట్ సెషన్‌లతో కూడిన మల్టీసిటీ ఫెస్టివల్ వంటివి ఉంటాయి. టికెట్లు జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. మెస్సీ డిసెంబర్ 12న కోల్‌కతాలో ల్యాండ్ అవుతాడు. 2011 తర్వాత మెస్సీ మొదటి ఇండియా సందర్శన. ఈ టూర్‌కు కారణం 2025 దుర్గా పూజల్లో కోల్‌కతాలో మెస్సీ స్టాచ్యూ ఏర్పాటు. ప్రమోటర్ సతద్రు దత్తా 8 నెలలు ప్రయత్నించి మెస్సీ, అతని తండ్రి జార్జ్‌తో సమావేశమై, ఫిబ్రవరి 2025లో ఫైనల్ ప్లాన్ ఆమోదించారు.

## సర్పంచ్ పదవికి వేలంపాట..
## రూ.73 లక్షలకు ఏకగ్రీవం..

**దశ, నల్గొండ:** నల్గొండ జిల్లా చందూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా 11 మంది నామినేషన్ వేసారు. ఆ తర్వాత గ్రామంలోని కనకదుర్గ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం ఏకగ్రీవం చేయాలని నిర్ణయించి సర్పంచ్ పదవిని వేలంపాట వేసారు. మహమ్మద్ సమీనా ఖాసీం అనే అభ్యర్థి రూ.73 లక్షలకు వేలంపాటలో దక్కించుకుంది. దీనికి అంగీకరిస్తూ నామినేషన్ విత్ డ్రా చేసుకుంటామని మిగతా అభ్యర్థులు ఒప్పంద పత్రంపై సంతకం చేసారు. దీంతో బంగారిగడ్డ గ్రామ పంచాయతీ ఏకగ్రీవం అయింది. అధికారిక ప్రకటన వెలువడాల్సి వుంది.

# భారం కానున్న విలీనం..

**మొదటి పేజీ తరువాయి**




సమతుల్య పరిపాలన కోసం అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి.ప్రజలు ప్రయోజనాలను ఆశిస్తూ, స్థానిక అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా పారదర్శకత కావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ అశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళిక అమలు చేస్తే బృహత్తర అభివృద్ధి సాధ్యమవుతుంది.

**మరి వాటి సంగతేంటీ..**

ఒకప్పుడు హైదరాబాద్ ఒక స్థాయి వరకు ఉండేది. ఎప్పుడైతే ఔటర్ రింగ్ రోడ్డు అనేది అందుబాటులోకి వచ్చిందో.. అప్పుడే హైదరాబాదు రూపు రేఖలు మారిపోయాయి. కొత్త హైదరాబాద్ పుట్టుకొచ్చింది. శివారు ప్రాంతాలు విపరీతంగా అభివృద్ధి చెందడంతో హైదరాబాద్ నగరం మహానగరంగా విస్తరించింది. అప్పట్లో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని పలు ప్రాంతాలను మునిసిపాలిటీలుగా రూపొందించారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను మరింతగా విస్తరించే కార్యక్రమానికి రూపకల్పన చేసిందిహైదరాబాద్ నగర పరిధిలో ఉన్న పురపాలకాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలో కలిపేసింది.. ప్రభుత్వ నిర్ణయంతో ఇన్ని రోజులపాటు పురపాలకాల పరిధిలో ఉన్న ప్రజలలో ఇప్పుడు సరికొత్త చర్చ మొదలైంది. వారికి లభించే ప్రయోజనాలు, ఎదురయ్యే నష్టాల గురించి చర్చించుకుంటున్నారు. హైదరాబాద్ పరిధిలో పురపాలకాలను విలీనం చేసిన క్రమంలో ఆస్తి పన్ను పెరుగుతుందా? చెల్లించే పనులు ఇతర ప్రాంతాలలో ఖర్చు చేస్తారా? అభివృద్ధి అనేది స్థిరంగా సాగుతుందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఉదాహరణకు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న మణికొండ, నార్సింగి నగరపాలక సంస్థలకు ఆస్తి పన్ను విపరీతంగా వస్తుంది. తుక్కుగూడ, జల్ పల్లి, జవహర్ నగర్ ప్రాంతాలు సరైన ఆదాయం లేకుండా ఇబ్బంది పడుతున్నాయి. వీటన్నిటిని హైదరాబాదులో కలిపితే నిధులు ఎలా ఖర్చు చేస్తారు? అనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తం అవుతుంది.హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉన్న గ్రామాలు ఇకపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అవుతాయి.. వాటిని నగర అభివృద్ధిలో భాగస్వామ్యం ఎలా చేస్తారు? ఒకవేళ చేస్తే ఏం పద్ధతి పాటిస్తారు? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. గ్రామీణ వాతావరణం పట్టణ వాతావరణంతో పోల్చి చూస్తే భిన్నంగా ఉంటుంది. అలాంటప్పుడు విలీన గ్రామాలలో అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళిక ఉండాలి.




## పంచాయతీ ఎన్నికల్లో నోటా ఆప్షన్

**మొదటి పేజీ తరువాయి**

కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. గందరగోళమైన గుర్తులు వస్తే మాత్రం ఓట్లు తగ్గడంతో పాటు చెల్లని ఓట్లు, నోటాకు పడే ఓట్లు తమ గెలుపుకు ఆటంకంగా మారనుందని ఆందోళన చెందుతున్నారు. దీంతో నోటాకు లభించే ఓట్లతో అభ్యర్థుల తలరాతలు తలకిందులు అయ్యే అవకాశం ఉంది. దీంతో పంచాయతీ ఎన్నికల్లో నోటా గెలుపోటములపై ప్రభావం చూపనుంది. నోటా'తో మామూలుగా ఉండదు మరి.




## పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ కు విశేష స్పందన

**మొదటిపేజీ తరువాయి..** నిర్వహించమని అన్నారు వివిధ దేశాల నుండి యాభై వేల పైగా సందర్శకులు వచ్చారు అని అన్నారుపౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పౌల్ట్రీ రంగానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ముఖ్యంగా యువత పౌల్ట్రీ రంగంలో వస్తున్న అత్యధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలను పొందవచ్చని పౌల్ట్రీ రంగంలో యువత కొత్తగా ప్రవేశించడం ద్వారా దేశ పౌల్ట్రీ రంగ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అన్నారు యువత పౌల్ట్రీ రంగంలో వస్తున్న అత్యధునిక పద్ధతులు అవలంబిస్తే అధిక లాభాలను పొందవచ్చని పౌల్ట్రీ రంగంలో యువత కొత్తగా ప్రవేధించడం దేశ పౌల్ట్రీ రంగ ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు

## సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులదే గెలుపు

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.**

**మొదటి విడతగా 18 సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటన.**



**దశ, ఇబ్రహీంపట్నం :** సర్పంచ్ ఎన్నికలలో జిల్లాలోని మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జిగా ఆయన సోమవారం మొదటి విడతగా నియోజకవర్గంలోని 18 గ్రామాలకు సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించారు.

**ఇబ్రహీంపట్నం మండలం ..**

రాయపోల్ అచ్చన మమత శ్రీశైలం
పోచారం పంది మాధవి కృపేష్
తులేకలాన్ సామ అశ్విని రవీందర్ రెడ్డి
చెర్లపటేల్ గూడ కాలె గణేష్.

అబ్దుల్లాపూర్ మెట్ మండలం .

5. ఇనాంగూడ దేశారం రాఘవేందర్ గౌడ్
6. జాఫర్ గూడ కొర్ర రాధాకృష్ణ యాదవ్
7. చిన్న రావిరాల అబ్బతి బసవయ్య

**యాచారం మండలం .**

8. గున్ గల్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి
9. మాల్ మహ్మద్ గులాం సుభాని
10. కేస్లీతండా జర్పుల రమేష్ నాయక్
11. కుర్మిద్ద నీలం శ్రీవిద్య
12. మంతన్ గౌరెల్లి కారింగు యాదయ్య గౌడ్
13. అయ్యవారి గూడ నక్క వెంకటేశ్ యాదవ్


**మంచాల మండలం**

14. ఆగాపల్లి బచ్చలకూర సుజాత జంగయ్య
15. అంబోత్ తండా అంబోత్ రాణి శ్రీనివాస్ నాయక్
16. కొర్రవానితండా కొర్ర కిషన్ నాయక్
17. లింగంపల్లి బత్తుల కిషన్ రెడ్డి
18. లోయపల్లి అంగోత్ రఘురాం నాయక్

లు ఉన్నారు.

# ర్యాపిడో డ్రైవర్ అకౌంట్లో 331 కోట్లు

**మొదటి పేజీ తరువాయి**



నుండిఎటువంటి స్పందన లేదు.ఆగస్టు 19, 2024 ఏప్రిల్ 16, 2025 మధ్య రాపిడో బైక్ టాక్సీ డ్రైవర్ బ్యాంకు ఖాతాలో రూ.331.36 కోట్లు జమ అయినట్లు ఈడీ చెబుతోంది. ఈ గణనీయమైన మొత్తాన్ని చూసిన ఈడీబ్యాంకు రికార్డులలో చూపిన చిరునామాపై దాడి చేసింది. అక్కడ ఖాతా ఉన్న వ్యక్తి ఢిల్లీలోని ఒక చిన్న కాలనీలోని రెండు గదుల ఇంట్లో నివసిస్తున్నాడని, తన రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి రోజంతా బైక్ టాక్సీ నడుపుతున్నాడని ఈడీ కనుగొంది.



## మేడారం పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**దశ, హైదరాబాద్:** మేడారం జాతరపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కొండా సురేఖ,అడ్లూరి లక్ష్మణ్,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,సీఎం ఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు,ఉన్నతాధికారులు హాజరయ్యారు. మేడారం లో నిర్మాణ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గద్దెల దగ్గర లో ఉన్న చెట్లను తొలగించవద్దు. నాణ్యత లో ఏమాత్రం రాజీ పడొద్దు . నిర్మాణంలో చిన్న విమర్శలు తావు ఇవ్వొద్దు. గద్దెల సమీపం లో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలి. గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలి. గుడి చుట్టు పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు.

# మైత్రి కుటీర్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**మైత్రి కుటీర్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం**

**అధ్యక్షులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుద్దాల ఎల్లయ్య.**






**దశ, పెద్ద అంబర్ పేట :** పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం లో గల మైత్రి కుటీర్ గేటెడ్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికయింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో కాలనీ ప్రజలు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా ఎడ్ల నరేందర్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా మేక మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సుద్దాల ఎల్లయ్య, కోశాధికారిగా విన్నుకోట రామ్మోహన్ రావు, సభ్యులుగా ఎం రవీందర్ రెడ్డి, పవన్ నాయక్, టీవీఎస్ సూర్యనారాయణ రాజు, నరసింహారావు, సిహెచ్ రంగారెడ్డి, ఉప్పల వెంకటేశ్వర్లు, సిహెచ్ నాగ మురళీకృష్ణ, నల్లాన నిర్మల్ కుమార్, వీరప్రసాద్, వెంబడి వెంకటేశ్వరరావు, పి రవీందర్, వెంకటేశ్వర్లు గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష , కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం అందరి సహకారంతో పారదర్శకంగా సమగ్రమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. తమ ఎన్నికకు సహకరించిన అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..
03
మంగళవారం
02-12-2025
WWW.
DASHANEWS
.COM



## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**దశ, నడిగూడెం:** స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జాతీయ సేవా పథక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా స్థానిక పల్లె దవఖాన వైద్యులు డాక్టర్ హరినాథ్ హాజరై విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహనను కల్పించి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల దయతో ఉండాలని, ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించలేమని నివారణ మాత్రమే చేయగలమని పలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది కృష్ణమూర్తి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు ఉపేందర్, కృష్ణ , కొల్లు శ్రీనివాస్,శైలజ,మణి, నాగరాణి, వీరన్న,ఈశ్వర్ నగేష్,వెంకటేశ్వర్లు,రజిత, సుజాత ఆఫీసు సిబ్బంది రాములు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు

## హాజరుకానున్న రాజకీయ, వ్యాపార దిగ్గజాలు





**దశ, హైదరాబాద్:** డిసెంబరు 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులను ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి స్వయంగా కలిసి ఆహ్వానించనున్నారు. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలు, వివిధ రంగాల నిపుణులను ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించనుంది.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించే వారి స్థాయికి తగినట్లు తెలంగాణ మంత్రులు, ఉన్నతాధికారులు ఆహ్వానాలు అందించనున్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీని సైతం నియమించనున్నారు.

ఈ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఎవరిని ఆహ్వానించారు, ఎవరు ఆహ్వానించారు.. వారి రాకను నిర్ధారించడంతో పాటు సదస్సుకు వచ్చే వారికి తగిన వసతులు కల్పించడంతో పాటు వారికి లైజనింగ్ చేసేందుకు ఉన్నతాధికారుల నియామకం అన్నింటిని ఆహ్వాన కమిటీ నిర్ధారించనుంది. ఈ ఆహ్వాన కమిటీని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమన్వయం చేయనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలను భవిష్యత్తు తరాల కోసం ఒక పాలసీ డాక్యుమెంట్ రూపంలో జాతికి అంకితం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ప్రపంచ దేశాల్లో ఉన్న దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి, మన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ విజన్ డాక్యుమెంట్ ను 'తెలంగాణ రైజింగ్ 2047' గా పిలుస్తున్నారు. ఇందులో విజన్ మరియు స్ట్రాటజీ అనే రెండు కీలక అంశాలు ఉంటాయి. ఈ డాక్యుమెంట్ తయారీలో లక్షలాది మంది భాగస్వాములను చేస్తూ, నీతి అయోగ్ మరియు ఐఎస్బీ వంటి సంస్థల సహకారంతో దీనిని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషించి, భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రధానంగా 3 విభాగాలుగా విభజించారు. అందులో మొదటిది, అవుటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం. దీనిని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం కోర్ అర్బన్ రీజన్ ఎకానమీగా చూస్తున్నారు. ప్రస్తుతం మెట్రోపాలిటన్ నగరాలు ఎదుర్కొంటున్న కాలుష్య సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాంతాన్ని కాలుష్య రహిత సిటీగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. కోర్ అర్బన్ రీజన్ ను సర్వీస్ సెక్టార్‌గా మారుస్తూ, కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను ఈ ప్రాంతం నుంచి తరలిస్తున్నారు.




ఈ కోర్ అర్బన్ రీజన్ లో మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ వంటి కీలక కార్యక్రమాలు చేపట్టబోతున్నారు.అవుటర్ రింగ్ అవతలి భాగంలో రీజినల్ రింగ్ రోడ్డు రాబోతున్నాయి. సుమారు 360 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజినల్ ఎకానమీగా పిలుస్తారు. ఈ రీజియన్ లో భారత్ ఫ్యూచర్ సిటీతో పాటు గ్రీన్ ఫీల్డ్ హైవేలు మరియు బుల్లెట్ ట్రైన్ వంటివి రాబోతున్నాయి. మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీని తీసుకువస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో మరిన్ని ఎయిర్ పోర్టులు రావాల్సిన అవసరం ఉందని చెబుతూ, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, మరియు రామగుండంలో ఎయిర్ పోర్టులు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. హైవే, పోర్ట్, ఎయిర్ పోర్ట్ కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలనేది లక్ష్యం.

రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని మూడో రీజియన్‌గా చూస్తున్నారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను నిర్లక్ష్యం చేయకుండా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తామని తెలిపారు. తెలంగాణ భూములు విత్తనాలను ఉత్పత్తి చేయడానికి బాగా అనుకూలంగా ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖచిత్రాన్ని క్యూర్, ప్యూర్ , రేర్ అనే మూడు అంశాల కోణంలో చూస్తున్నామని, ఈ మూడింటిని క్రోడీకరించి 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్' ఉండబోతుందని స్పష్టం చేశారు. తెలంగాణలోని అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నారు.

దేశానికి అవసరమైన దానికంటే ఆహారధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, పోషక విలువలు ఉన్న (న్యూట్రిషన్) ఫుడ్ అందించలేకపోతున్నామని గుర్తించారు. అలాగే, అందరికి విద్య అందుబాటులో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్య మరియు సాంకేతిక విద్య అందుబాటులో లేదని తెలిపారు. అందుకే అంతర్జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రానికి రప్పించి, తెలంగాణను నాలెడ్జ్ హబ్గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మా దార్శనికతనే మా భవిష్యత్తు ప్రణాళికలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కు అనేక మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ ప్రణాళికల కోసం ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వార్ రూం ఏర్పాటు చేశారు. చైనా, జపాన్, సౌత్ కొరియా, సింగపూర్ వంటి దేశాలను తమ రోల్ మోడల్ గా తీసుకుని, వాటినే ఆదర్శంగా తీసుకుని పోటీ పడతామని, ఆంధ్ర, తమిళనాడు లేదా మరే ఇతర రాష్ట్రం తమకు పోటీ కాదని అన్నారు. విదేశాల నుంచి నేరుగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు తెలిపారు.



## నామినేషన్‌తో పాటు కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించవచ్చు

**దశ, నల్లగొండ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాల సమర్పణ సమయంలో ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు, కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించినా అంగీకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. అలాంటి వారు నామినేషన్ల పరిశీలన సమయం వరకు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించే విధంగా తెలియజేయాలన్నారు. రెండవ విడత నామినేషన్లలో భాగంగా సోమవారం ఆమె పెద్దవూర గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నామినేషన్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారిని మాత్రమే నామినేషన్ వేసేందుకు అనుమతించాలని, 5 తర్వాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్ వేసేందుకు అనుమతించవద్దని ఆదేశించారు.బ్యాంకు ఖాతాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో పాటు, నామినేషన్ పత్రంలో అన్ని ఖాళీలు సంపూర్ణంగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. హెల్ప్ డెస్క్ లో ఉన్న వారు, ఆర్వో వీటన్నిటిని తెలియజేసేలా ఉండాలని సూచించారు. నామినేషన్ల వివరాలను జాప్యం లేకుండా పంపించాలని, టీ పోల్ లో అప్‌లోడ్ చేయడం, జిల్లా కేంద్రానికి పంపించడంలో జాప్యం చేయవద్దు అన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎంపీడీఓ ఉమాదేవి, తాసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓ రాము, ఆర్ఐలు శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ ఉన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు టీవీఎస్ సేవలు చేరువ కావాలి

❖ *టీవీఎస్ వారి నూతన స్కూటర్ ఎన్‌టార్క్ ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్*



**దశ, సూర్యాపేట:** అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా టీవీఎస్ కంపెనీ వారి సేవలను అందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీసాయి టీవీఎస్ షో రూమ్ లో టీవీఎస్ కంపెనీ వారి నూతన స్కూటర్ ఎన్‌టార్క్ 150సీసీ లో రెండు మోడల్ స్కూటర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. టీవీఎస్ కంపెనీ వారి వివిధ రకాల బైక్స్, స్కూటర్లు మంచి ప్రజాదరణ పొందాయని అన్నారు. వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు. అనంతరం టీవీఎస్ కంపెనీ టిఎం రవితేజ, లక్ష్మీ సాయి టీవీఎస్ షో రూమ్ నిర్వాహకులు కర్నాటి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ టీవీఎస్ ఎన్‌టార్క్ స్కూటర్‌లో శక్తివంతమైన 150 సీసీ ఇంజిన్, లేటెస్ట్ అధునాతన ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. టీవీఎస్ ఎన్‌టార్క్ ఆకర్షణీయమైన డిజైన్ తో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. మంచి మైలేజ్ తో పాటు పలు రకాల స్టైలిష్ కలర్స్ లో అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరెని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు అంజద్, బైరు శైలేందేర్ గౌడ్, తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్, లక్ష్మీ నాగవాణి, షోరూం ఇంచార్జ్ పూర్ణ చందర్, అసిస్టెంట్ మేనేజర్ శివ, సేల్స్ మేనేజర్ విజయలక్ష్మి, సిబ్బంది బాలు, ధరణి, అనూష, స్రవంతి, అయోషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపించడానికి

# నిరంతరం పనిచేశాం

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రూ. 118.82 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. దశాబ్దాల కాలంగా పాలమూరు జిల్లా వెనుకబాటు అంశాలను ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. పాలమూరు జిల్లాలో పాడిపంటలు పండాలన్న లక్ష్యంతో దశాబ్ద కాలంగా పాతాళానికి తొక్కివేయబడిన జీవో 69 ను బయటకు తీయడమే కాకుండా నారాయణపేట్ - కొడంగల్ ఎత్తిపోతల పనులను మొదలు పెట్టబోతున్నట్టు తెలిపారు.సంక్షోభంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపించడానికి నిరంతరం పనిచేశాం. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం 1.04 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించాం. ఉన్న కష్టాలను అధిగమిస్తూ, అప్పులు చెల్లించుకుంటూ వేల కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం.." అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ , కోమటిరెడ్డి వెంకటరెడ్డి , జూపల్లి కృష్ణారావు , వాకిటి శ్రీహరి తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో ముఖ్యమంత్రి శంకుస్థాపన వివిధ అభివృద్ధి పనుల కోసం వివరాలు: 8 కోట్ల రూపాయలతో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులు.

25 కోట్ల రూపాయలతో మక్తల్ మున్సిపాలిటీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం.

3.50 కోట్ల రూపాయలతో మక్తల్ KGBV లో మౌలిక సదుపాయాల కల్పన, నూతన తరగతి గదుల నిర్మాణం.

82.32 కోట్ల రూపాయలతో మక్తల్ నారాయణపేట్ రోడ్డు మొదటి దశలో 26 కి.మీ అభివృద్ధికి శంకుస్థాపన.

## ఫ్లైఓవర్ పైనుంచి పడి వ్యక్తి దుర్మరణం

**దశ, హైదరాబాద్:** ఫ్లైఓవర్ పై నుండి ఓ వ్యక్తి పడి దుర్మరణం పాలైన సంఘటన కాచిగూడ పిఎస్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి సుమారు 1 గంటల సమయంలో కాచిగూడ నుంచి అంబర్పేట్ వైపుకు ఫ్లై ఓవర్ పై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి చే నెంబర్ చౌరస్తా సమీపంలోకి రాగానే డివైడర్ను ఢీ కొట్టి ఫ్లైఓవర్ పైనుంచి క్రింద పడ్డాడు. ఈ ఘటనలో అతని హెల్మెట్ పక్కకు పడడంతో తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## ఎయిడ్స్ నివారణ పై అవగాహన ర్యాలీ




**దశ, ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారిణులు డాక్టర్ మైమున బేగం, జయశ్రీ మాట్లాడారు. ప్రభుత్వం తరఫున ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎయిడ్స్ మీద అపోహలు వీడి, అవగాహన పెంపొందించాలన్నారు. సమయానికి పరీక్షలు, సురక్షిత జీవన శైలి మాత్రమే రక్షణ మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓయూ లో కొనసాగుతున్న అధ్యాపకుల నిరసనలు




**దశ ఓయూ:** సి ఏ ఎస్ ఇంటర్వ్యూ లో పదోన్నతులు లభించని పలువురు అధ్యాపకులు గత 65 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైన్స్ కాలేజీ ఫిజిక్స్ డిపార్ట్మెంట్ వద్ద మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ యూజీసీ నిబంధనల ప్రకారము తమకు సహజంగా రావాల్సిన పదోన్నతులను యూనివర్సిటీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ రాకుండా అడ్డుకున్నారని మండిపడుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాదాపు 47 మంది అధ్యాపకులకు చిన్న చిన్న కారణాలతో ప్రమోషన్స్ ఇవ్వకుండా రిజెక్ట్ చేశారని వారు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై జోక్యం చేసుకొని అర్హులైన అధ్యాపకులకు ప్రమోషన్స్ దక్కేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఔట అధ్యక్షులు ప్రొఫెసర్ మనోహర్ అధ్యాపకులు కమలాకర్, రామచందర్, వెంకట దాస్, వెంకటేశ్వరరావు, లోకండే, మాధురి, అరవింద్ సుజాత, శశికళ, రామకృష్ణ గౌడ్, రాకేష్ బాబు తదితరులున్నారు.

## విజయరాఘవపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా సోమపంగు సైదులు



**దశ మునగాల:** మునగాల మండలం, విజయరాఘవపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా సోమపంగు సైదులు,నామినేషన్ వేయడం జరిగినది, రేపాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించిన అనంతరం సోమపంగు సైదులు, మాట్లాడుతూ జనరల్ స్థానంలో నాకు ఈ అవకాశం కల్పించినందుకు గ్రామశాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నన్ను ఆదరించి అండదండలు అందిస్తారనీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా బిఆర్ఎస్ పార్టీ విజయరాఘవపురం గ్రామ సర్పంచి అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నా గెలుపు కోసం అందరూ సహకరించి రాజకీయ పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు సహకరించి నా గెలుపు కోసం కృషి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్, బిట్టు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..

04
మంగళవారం
02-12-2025
WWW.DASHANEWS.COM



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి

❖ హిల్ట్ పాలసీతో మరో కుంభకోణం: బీజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**దశ, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక అవినీతి అంశాలు వెలుగులోకి వచ్చాయని బీజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీకి వ్యతిరేకంగా సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆధ్వర్యంలో గవర్నర్‌కి రిప్రజెంటేషన్ సమర్పించామని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిని పెంచుతూ తీసుకొచ్చిన జీవోతో పాటు హిల్ట్ పాలసీ కుంభకోణం కూడా బయటపడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలా లక్షల కోట్ల రూపాయల కుంభకోణానికి తెరదీసిందో, ఈ హిల్ట్ పాలసీ వల్ల రాష్ట్ర ఖజానాకు ఎలాంటి భారీ నష్టం జరుగుతుందో గవర్నర్‌కు వివరించామన్నారు. ప్రత్యేకంగా జీవో నెంబర్ 27ను వ్యతిరేకిస్తున్నామని, దాన్ని వెంటనే విత్‌డ్రా చేయాలని గవర్నర్‌ని కోరుతూ మెమొరాండం సమర్పించామన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో ఒక్కటి కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని విమర్శించారు. దాదాపు రెండు సంవత్సరాలు పాలన పూర్తిచేసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేకపోయిందని అన్నారు.



## సర్పంచ్ నామినేషన్ ప్రక్రియలో ఉద్రిక్తత

❖ బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ తిరస్కరణ
❖ ఈసీ అధికారులను ప్రశ్నించిన నాయకులు
❖ కాంగ్రెస్ అండతోనే చేస్తున్నారంటూ ఆందోళన

**దశ, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో జరిగిన సర్పంచ్ నామినేషన్ ప్రక్రియలో ఉద్రిక్త వాతావరణం నెల్కొంది. ఆత్మకూరు మండలం పాతర్లపహాడ్ గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డు మెంబర్లుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. అయితే, ఆ దరఖాస్తులను ఎన్నికల సంఘం అధికారులు తిరస్కరించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ నాయకుల అండతో అధికారులు ఈ విధంగా చేస్తున్నారని, ఉద్దేశపూర్వకంగానే దరఖాస్తులు తిరస్కరిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక నాయకులు వాగ్వాదానికి దిగారు. దీంతో కాసేపు గందరగోళ వాతావరణం ఏర్పడింది. అయితే, నామినేషన్ల ప్రక్రియ మొదలైన రోజు నుంచే రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. నామినేషన్ వేయకుండా అడ్డుకునేందుకు అభ్యర్థుల అనుచరుల బెదిరింపులకు పాల్పడటం, కిడ్నాప్‌లు చేయడం వంటివి చేస్తున్నారు. తమకు పోటీ లేకుండా ఉండేలా అభ్యర్థులు విశ్వప్రయత్నాలు చేస్తూ, నామినేషన్ వేయకుండా అడ్డుకుంటున్నారు.

## రాష్ట్రంలో పెరిగిన హెచ్ఐవీ కేసులు

❖ 1,43,173లకు చేరిన సంఖ్య




**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలో ఎయిడ్స్ కేసులు పెరుగుతున్నాయి. 2024 25 మార్చి నాటికి 1.24లక్షల మంది బాధితులు ఉండగా, ప్రస్తుతం ఈ కేసుల సంఖ్య 1,43,173కు చేరడం ఆందోళన కలిగిస్తుంది. అవగాహన కల్పిస్తున్నా కూడా బాధితులు పెరుగుతుండడంతో ఈ విషయం చర్చనీయాంశమైంది. అయితే, ఎయిడ్స్ బారిన పడిన వారికి ఏఆర్టీ సెంటర్లలో ప్రభుత్వం చికిత్స అందిస్తుంది. ప్రభుత్వం ట్రేస్ చేయని బాధితుల్లో కొంత మంది ప్రైవేటుతో పాటు ఇతర చికిత్సలు పొందుతున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఎయిడ్స్ బారిన పడిన వారికి యాంటీ రెట్రోవైరల్ మందు ఇస్తారు. ఏటా ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుడికి ఏఆర్టీ సెంటర్‌లో బ్లడ్ సాంపిల్స్ సేకరించి, వైరల్ లోడ్ టెస్ట్ చేస్తారు. ఒక వేళ వైరస్ కౌంట్ ఎక్కువ ఉన్నట్టయితే మందులను మారుస్తారు. తగ్గితే అవే మందులు కంటిన్యూ చేయాలని వ్యాధిగ్రస్థులకు సూచిస్తారు. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచే సీడీ 4 కణాలపై హెచ్ఐవీ వైరస్ దాడి చేస్తాయి.

# నేడు సీఎం చేతుల మీదుగా “ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ” ప్రారంభోత్సవం




❖ ఏర్పాట్లు పూర్తి పర్యవేక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** విద్యార్థులకు విద్యారంగంలో బంగారు భవిష్యత్తును కల్పించేందుకు వివిధ కోర్సులను ప్రవేశపెడుతూ కొత్తగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పక్కన ఉన్న ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నూతనంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు మొదలై పూర్తి చేసుకుంది. పూర్తయిన యూనివర్సిటీని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అంతేకాకుండా సభ వేదికను కూడా ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొనే సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల చదువుల సౌకర్యాల భవిష్యత్తుపై ప్రసంగించనున్నారు. యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు గత వారం రోజులుగా కొనసాగాయి. సోమవారం కూడా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని తుమ్మల నాగేశ్వరావు అధికారులకు సూచించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం సభ జయప్రదం చేసేందుకు అధికారులందరూ సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల వెంట జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇతర శాఖ అధికారులు ఉన్నారు.

## నేడు చెన్నైకు వెళ్లనున్న కేటీఆర్

❖ శివ్ నాడార్ ఫౌండేషన్ IGNITION సదస్సులో స్పీచ్
❖ రీబూటింగ్ ది రిపబ్లిక్ అనే అంశంపై కేటీఆర్ ప్రసంగం
❖ ముఖ్య అతిథిగా కేటీఆర్‌కు ఆహ్వానం



**దశ, హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదిక నుంచి ఆహ్వానం అందింది. శివ్‌నాడార్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అత్యంత ముఖ్యమైన సదస్సు ‘IGNITION’ లో పాల్గొని ప్రసంగించాలని ఫౌండేషన్ ఆయనను ఆహ్వానించింది. ఈ సదస్సు నేడు సాయంత్రం 6.30 గంటలకు చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళాలో జరగనుంది. దేశంలోని ప్రముఖ నాయకులు, ఆర్థికవేత్తలు, విధాన రూపకర్తలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్‌కు ఆహ్వానం లభించడం విశేషం.
ఈ కార్యక్రమంలో రీబూటింగ్ ది రిపబ్లిక్ అనే అంశంపై కేటీఆర్ ప్రసంగించనున్నారు. దేశాభివృద్ధిలో రాజకీయాలు, టెక్నాలజీ పాత్ర, ఇన్నోవేషన్ హబ్‌ల ఆవశ్యకత, సమ్మిళిత ఆర్థికాభివృద్ధిపై కేటీఆర్ తన ఆలోచనలను పంచుకోనున్నారు. ఈ వేదికపై జాతీయ రాజకీయాలకు సంబంధించిన పలు కీలక అంశాలను కూడా ఆయన ప్రస్తావించే అవకాశముంది. IGNITION ప్లాట్‌ఫామ్ పబ్లిక్ పాలసీ, ఆర్థిక శాస్త్రం, సైన్స్ సాంకేతిక రంగాల నుంచి అగ్రశ్రేణి ఆలోచనాపరులను హోస్ట్ చేయడానికి పేరుగాంచింది. కేటీఆర్ సెషన్ తర్వాత, కేంద్ర ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్, ప్రముఖ రాజకీయ శాస్త్రవేత్త దేవేష్ కపూర్ పాల్గొనే మరొక ముఖ్యమైన సంభాషణ జరగనుంది. ఈ సదస్సు భారతదేశ భవిష్యత్తుపై లోతైన మరియు నిర్మాణాత్మకమైన చర్చలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## 'కింగ్' ఇన్నింగ్స్..

### 9 ఏళ్లు వెనక్కి వెళ్లినట్లు అనిపించింది:కుల్‌దీప్





దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (135 పరుగులు) అద్భుతమైన శతకం సాధించిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ విరామం తర్వాత 'కింగ్' కోహ్లీ సెంచరీ చేయడంపై అభిమానులతో పాటు సహచర ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సఫారీలతో తొలి వన్డేలో నాలుగు వికెట్లు పడగొట్టి విజయానికి తోడ్పడిన స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కోహ్లీ ఇన్నింగ్స్‌పై తన సంతోషాన్ని పంచుకున్నాడు. "విరాట్ భాయ్ కెప్టెన్‌గా ఉన్నప్పుడే నా కెరీర్ మొదలైంది. అతను బ్యాటింగ్ చేసిన విధానం చూస్తే నేను 89 సంవత్సరాలు వెనక్కి వెళ్లినట్లు అనిపించింది. 2017, 2018, 2019లో ఆడినట్లుగా ఈ మ్యాచ్‌లో ఆడాడు. ఇది చాలా మంచి ఇన్నింగ్స్, అతను చాలా ఆత్మవిశ్వాసంతో కనిపించాడు." "కోహ్లీతో కలిసి ఆడటం చాలా బాగుంది. అతని నుంచి చాలా నేర్చుకుంటాం. బౌలర్లకు కూడా మద్దతు ఇస్తూ ఇన్‌పుట్స్ ఇస్తుంటాడు. ఆటగాళ్లలో ఉత్సాహాన్ని నింపుతాడు. అతను జట్టులో ఉండటం మా అదృష్టం" అని కుల్‌దీప్ పేర్కొన్నాడు.

## ఫిట్‌నెస్ పరీక్షకు సిద్ధమవుతున్న గిల్!



భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మైదానంలోకి పునరాగమనం చేయడానికి సిద్ధమవుతున్నాడు. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో మెడకు గాయమైన కారణంగా టెస్టు, వన్డే సిరీస్‌లకు దూరమైన గిల్, తదుపరి టీ20 సిరీస్‌కు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఉన్నాడు. గాయం నుంచి వేగంగా కోలుకుంటున్న గిల్, తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడం కోసం త్వరలో బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE)లో చేరనున్నాడు. డిసెంబర్ 9 నుంచి మొదలయ్యే పొట్టి (టీ20) సిరీస్‌కు పూర్తి ఫిట్‌నెస్‌తో అందుబాటులో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలే టెస్టు, వన్డే కెప్టెన్సీ పగ్గాలు చేపట్టిన శుభ్‌మన్ గిల్, కోల్‌కతా టెస్టులో హార్మర్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ ఆడబోయి మెడకు బంతి తగిలించుకున్నాడు. ఆ గాయం కారణంగానే అతను జట్టుకు దూరమయ్యాడు. మెరుగైన చికిత్స కోసం ముంబైకి వెళ్లిన గిల్, ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడు. రాంచీలో తొలి వన్డేకు ముందు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ గిల్ ఆరోగ్యంపై కీలక అప్‌డేట్ ఇస్తూ, భారత సారథి ఆరోగ్యం మెరుగైందని, త్వరలోనే మైదానంలోకి దిగుతాడని ప్రకటించారు. మోర్కెల్ చెప్పినట్టే, గిల్ ఇప్పుడు తన ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు CoEలో చేరబోతున్నాడు.

## సినిమా దశ

# భూతశుద్ధి పద్ధతిలో సమంత, రాజ్‌ల పెళ్లి



**దశ, చెన్నై:** డిసెంబర్ 1న కథానాయిక సమంత రూత్ ప్రభు, దర్శకుడు రాజ్ నిడిమోరు పెళ్లి చేసుకున్నారు. ఈ జంట కోయంబత్తూరులోని ఇషా యోగ ఆధ్యాత్మిక కేంద్రంలో వివాహ బంధంతో ఒక్కటి అయ్యారు. 'భూత శుద్ధి వివాహం' చేసుకున్నారు. ఇంతకు ముందు హిందీ బుల్లితెర జంట వరుణ్ జైన్ గియో మానిక్ జంట సైతం 'భూత శుద్ధి వివాహం' చేసుకుందితమిళనాడులోని కోయంబత్తూరు నగరంలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఇషా ఫౌండేషన్ ను సద్గురు స్థాపించారు. మన భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలలో అదొకటి. ఎక్కువ శాతం మంది యోగ నేర్చుకునేందుకు, మానసిక ప్రశాంతతకు అక్కడికి వెళతారు. ఇషా యోగ ఆధ్యాత్మిక కేంద్రంలో లింగ భైరవి ఆలయం ఉంది. భైరవి మాతను సద్గురు ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఆ ఆలయం 'భూత శుద్ధి వివాహాల'కు ప్రసిద్ధి.

ఈ రోజు సమంత వివాహం సైతం ఆ ఆలయంలో జరిగిందిమంత పెళ్లి తర్వాత 'భూత శుద్ధి వివాహం అంటే ఏమిటి?' అని ప్రజల్లో చర్చ మొదలైంది. ఇదొక పురాతన వివాహ ఆచారం. యోగ సంప్రదాయం నుంచి వచ్చింది. సద్గురు స్థాపించిన ఇషా ఫౌండేషన్ ఈ వివాహాలను నిర్వహిస్తోంది. నింగి, నేల, నీరు, నిప్పు, వాయువు... పంచభూతాలు తెలుసు కదా! పంచ భూతాల శుద్ధీకరణ ద్వారా ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంతో ఒక్కటి కావడమే 'భూత శుద్ధి వివాహం'. ఈ క్రతువులో వధూవరుల దేహాల్లోని పంచ భూతాలను శుద్ధి చేస్తారు. స్త్రీ పురుషుల మధ్య మానసికంగా, భౌతికంగా లోతైన బంధాన్ని ఏర్పరచడమే దీని లక్ష్యం. తైన బంధం: ఇద్దరు వ్యక్తుల మధ్య లోతైన మరియు భౌతిక బంధాన్ని సాధించడం దీని ముఖ్య ఉద్దేశం. ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు అతీతంగా... ప్రాణ మరణ భయాలకు, ఆందోళనలకు దూరంగా... భావోద్వేగ ఆలోచనలకు తావు లేకుండా... లింగ భైరవి అనుగ్రహంతో నిర్వహించే వివాహ క్రతువు 'భూత శుద్ధి వివాహం'. కోయంబత్తూరులోని ఇషా ఫౌండేషన్ లేదా ఎంపిక చేసిన కొన్ని ప్రదేశాల్లో ఈ వివాహ క్రతువు నిర్వహిస్తారు. సమంత వంటి సెలబ్రిటీలతో పాటు పలువురు సామాన్యులు సైతం ఈ పద్ధతిలో వివాహాలు చేసుకుంటున్నారు.